నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

బుధవారం 8 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 8, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే



- కేసీఆర్ హయాంలోనే ఆదర్శవంతమైన పాలన
- నన్ను ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పట్టణంలో ఇంటింటా ప్రచారం

వేములవాడ పట్టణంలోని 22వ వార్డులో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్ అజయ్

.. 4లో





మంథని ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు, అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

## గ్రామాల్లో చర్చ పెట్టండి

# ఆలోచించి ఓటు వేయండి



- రాయి ఏదో.. రత్నం ఏదో గుర్తించండి
- నిజమేదో.. అబద్ధమేదో తెలుసుకోండి
- అభ్యర్థి గుణగణాలనే కాదు, ఆ పార్టీని చూడండి
- ఇప్పటి వరకు ప్రజలకు ఏం చేసిందో గమనించండి
- అడుగకుండానే అన్నీ చేస్తున్నం
- బీసీ బిడ్డగా పుట్ట మధూకర్‌ను బీసీలంతా దీవించండి
- దాసరి మనోహర్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించండి
- అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తం
- మంథనికి ప్రత్యేక నిధుల కింద వెయ్యి కోట్లు కేటాయిస్తం
- పెద్దపల్లిలో అడిగినవన్నీ చేస్తం
- ప్రజా ఆశీర్వాద సభలో అధినేత కేసీఆర్ విజ్ఞప్తి
- పుట్ట, దాసరిపై ప్రశంసల జల్లు

'ఓటు వజ్రాయుధం. మీ తలరాతను మారుస్తది. భవిష్యత్‌ను నిర్ణయిస్తది. అందుకే ఆషామాషీగా ఓటు వేయద్దు. విచక్షణతో ఆలోచించి, రాయి ఏదో.. రత్నం ఏదో తెలుసుకొని ఓటేయాలి. నేను మీకు చెప్పేది ఒక్కటే. ఎలక్షన్లు వస్తయి.. పోతయి. ఎవరో ఒకరు పోటీలో ఉంటరు. మంథనిలో బీఆర్ఎస్ నుంచి పుట్ట మధూకర్, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడ్డి ఉన్నరు. ఇతర పార్టీల నుంచి ఎల్లయ్యనో.. పుల్లయ్యనో ఉంటరు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రభుత్వం ఏర్పడుతది. అది ముఖ్యం కాదు. పోటీలో ఉన్న వ్యక్తి గుణగణాలు చూడాలి. తర్వాత వాళ్ల వెనుక ఉన్న ఆ పార్టీ చరిత్ర తెలుసుకోవాలి. ఇంతకుముందు ప్రజలకు మేలు జరిగే పనులు ఏమైనా చేసిందా..? రైతులు, వివిధ సబ్బండవర్గాల అభ్యున్నతికి పాటుపడిందా..? ఆలోచించాలి. మీ ఊళ్లో, బస్తీలో చర్చ జరగాలి. అప్పుడే ప్రజలు గెలవడం స్టార్ట్ అయితది' అని బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ ప్రజలకు దిశానిర్దేశం చేశారు. మంథని, పెద్దపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై మాట్లాడారు. ఆయాచోట్ల అశేషంగా హాజరైన జనవాహినిని ఉద్దేశించి, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఓవైపు ఓటు హక్కు విలువను తెలియజేస్తూనే.. మరోవైపు ఆగమై ఓటు వస్తే జరిగే పరిణామాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు 24గంటల కరెంట్, రైతుబంధు, ధరణి వద్దంటున్నారని, అవి కావాలో.. వద్దో.. మీరే ఆలోచించాలని సూచించారు. నేను ఇక్కడ చెప్పే ముచ్చట్లపై మీరు గ్రామాల్లోకి వెళ్లి చర్చ పెట్టాలని, నిజమేదో అబద్ధమేదో తెలుసుకోవాలని సూచించారు. మంథనిలో పుట్ట మధును గెలిపిస్తే వెయ్యి కోట్లతో అభివృద్ధి చేస్తానని, పెద్దపల్లిలో దాసరి మనోహర్‌రెడిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే అడిగిన వన్నీ చేస్తానని హామీ ఇచ్చారు.

- కరీంనగర్, నవంబర్7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) / పెద్దపల్లి (నమస్తే తెలంగాణ)

.. 11లో

## గ్యారెంటీలు నమ్మి
# ఆగం కావొద్దు

- బీఆర్ఎస్ వస్తే సంక్షేమం.. కాంగ్రెస్ వస్తే అంధకారం
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ప్రచారం
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు .. 12లో



తిమ్మాపూర్ రూరల్ : నల్లగొండలో వృద్ధులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే రసమయి

# మా మద్దతు కేటీఆర్‌కే..

- తంగళ్లపల్లి మండల ట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం
- అభినందించిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, సీనియర్ నేత రామ్మోహన్

.. 12లో

## యువసారథికే
# పట్టం కడుదాం

- గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
- రామన్నకు లక్షకు పైగా మెజార్టీ అందించాలని ఓట్ల అభ్యర్థన

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

..12లో



సిరిసిల్ల నియోజకవర్గంలో అన్ని గ్రామాలు, పట్టణాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు చేపట్టిన ప్రచారం జోరందుకున్నది. తొమ్మిదిన్నర ఏండ్లల్లో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గడపగడపకూ వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు. యువసారథి రామన్నకు లక్షకు పైగా మెజార్టీ అందించి మరోసారి పట్టంకడుదామంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకే ఓటేసి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిస్తున్నారు.

- సిరిసిల్ల, నవంబర్ 7

## సీఎం కేసీఆర్‌తోనే దివ్యాంగుల సంక్షేమం

- గతంలో పట్టించుకోని కాంగ్రెస్ పాలకులు
- స్వరాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ .. 9లో

## బీజేపీలో భగ్గుమన్న అసంతృప్తులు

తుల ఉమకు పార్టీ టికెట్ కేటాయింపుపై ఆగ్రహం

.. 9లో